శిథిలావస్థలో వంతెన

- పొంచి ఉన్న ప్రమాదం
- ఆందోళనలో వాహనదారులు
- పట్టించుకోని అధికారులు



ప్రమాదకరంగా వంతెన (ఫైల్)

మాగనూర్: మండల పరిధిలోని వాడ్వట్ – అడవిస త్యవార్ గ్రామాల మధ్య ఉన్న పెద్దవాగు వంతెన శిథిలావస్థకు చేరింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు వంతెన దాటాలంటే భయపడి పోతున్నారు. వాడ్వట్ – అడవిసత్యవార్ గ్రామాల మధ్య లోలెవల్ వంతెన కొన్ని ఏళ్ల క్రితం నిర్మించారు. వంతెన నిర్మించి ఏళ్లు గడుస్తుండటంతో శిథిలావస్థకు చేరింది. గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వంతెన ఎప్పుడు కూలుతుందోనని వాహనదారులు భయపడుతున్నారు. గతంలో కూడా అధికారులు చాలాసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన వంతెన నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామల ప్రజలు కోరుతున్నారు.

చిన్నపాటికే రాకపోకలు బంద్..

వాడ్వట్ – అడవిసత్యావార్ గ్రామాల మధ్య పెద్దవాగుపై వంతెన చిన్నపాటి వర్షాలకే రాకపోకలు నిలిచి పోతున్నాయి. ముఖ్యంగా ఎగువన ఉన్న సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి నీరు దిగువకు వదిలితే వంతెనపై నుంచి వరదనీరు ప్రమాదకరంగా ప్రవాహిస్తిండటంతో నానా అవస్థలు పడుతున్నారు. ఆయా గ్రామాల నుంచి ఉపాధి పనులకు వెళ్లే కూలీలు సైతం వీధులకు హాజరు కాలేకపోతున్నారు. వరద తగ్గుముఖం పట్టిన వంతెనపై ఏర్పడిన గుంతలతో ఏప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయదాల్సిన పరిస్థితి నెలకొంది.

హైలెవల్ వంతెన నిర్మించాలి



వడ్వాట్–అడవిసత్యరం గ్రామాల మధ్య ఉన్న పెద్దవాగు లోలెవల్ వంతెన శిథిలావస్థకు చేరుకోవడంతో ఇబ్బందికరంగా మారింది. వాగుపై ఉన్న గుంతలతో రాత్రి సమయంలో కన్పించకపోవడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంతెన నిర్మాణం చేపట్టాలి.

– నర్సింహులు, అమ్మపల్లి

ప్రతిపాదనలు పంపిస్తాం..



అడవిసత్యవార్ వంతెన ప్రమాదకరంగా ఉన్న మాట వాస్తవమే. అయితే వంతెన కూడా లోలెవల్ ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై ఉన్నత అధికారులకు తెలియజేశాం. తొందరలోనే నూతన వంతెన నిర్మించేలా చర్యలు తీసుకుంటాం.

– ధర్మరాజు, ఏఈఈ పంచాయతీ రాజ్ మాగనూర్

క్లుప్తంగా

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నారాయణపేట: జిల్లా పరిధిలోని కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని డీఏఓ జాన్‌సుధాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఆధార్‌కార్డు, భూమి పట్టా పాస్‌బుక్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్‌లతో ఆయా గ్రామాల ఏఈఓలకు అందజేయాలలని పేర్కొన్నారు. వివరాలు మార్చడానికి ఈ నెల 30వరకు అవకాశం ఉంటుందన్నారు.

కోస్గి: కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఏఓ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు.

మరికల్: మండలంలోని అర్హులైన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని ఏఓ శివకుమార్, ఏఈఓ పరుశురాం ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు.

నర్వ: రైతుబీమా కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌చార్జి ఏఓ గణేష్ రెడ్డి తెలిపారు. 18– 59 ఏళ్ల మధ్యన ఉన్న రైతులు ఆగస్టు 4లోపు సంబంధిత క్లస్టర్ ఏఈఓ వద్ద దరఖాస్తు చేసుకోవాలన్నారు.

చెస్ శిక్షణ ప్రారంభం



కోస్గి: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డెమోక్రటిక్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ చెస్ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఉచిత చెస్ శిక్షణ తరగతులను ఆదివారం స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వాహకుడు ఆనంద్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ సెలవు దినాల్లో మాత్రమే మూడు నెలలపాటు శిక్షణ ఇచ్చి, సంపూర్ణ శిక్షణ అనంతరం విద్యార్థులకు మండల స్థాయిలో చెస్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఇందులో సలహాదారు వీరు మల్లేష్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

గురువుకు సన్మానం



నారాయణపేట రూరల్ : తాము చదువుకునే రోజుల్లో గణితం బోధించడమే కాకుండా జీవితంలో లెక్క తప్పకుండా సరియైన మార్గంలో నడిపించిన గొప్ప గురువు పటికె విఠల్ రావు అని ఆయన శిష్యులు కొనియాడారు. 1981–83 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్‌కళాశాలలో ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులు తమకు పాఠశాలలో గణితం బోధించిన పటికె విఠల్‌రావు ఇంటికి ఆదివారం వెళ్లి గురు పూజోత్సవం సందర్భంగా దంపతులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రఘువీర్‌యాదవ్, సత్యనారాయణ, నర్సింహారెడ్డి, లక్ష్మినారాయణ, రామకృష్ణ పాల్గొన్నారు.


రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం



మద్దూరు: ప్రభుత్వం లక్షలోపు రుణమాఫీ చేయడంతో ఒక్కసారిగా రైతులు బ్యాంకు వద్దకు రావడంతో రద్దీ ఏర్పడింది. దీంతో మద్దూరు ఎస్‌బీఐ అధికారులు గ్రామాల్లోకి వెళ్లి రైతుల చెంతనే రుణమాఫీ ప్రక్రియ ఆదివారం చేపట్టారు. మద్దూరు ఎస్‌బీఐ బ్యాంకు పరిధిలో 1450మంది రైతులకు లక్ష లోపు రుణమాఫీ వచ్చిందని దీంతో ఎక్కువ మంది రైతులు ఉన్న గ్రామాలైన రెనివట్ల, చెన్నారెడ్డిపల్లి గ్రామాల్లో ఎస్‌బీఐ ఎఫ్‌ఓఎస్‌ల చేత పంచాయతీ కార్యాలయంలో రైతుల ఖాతాలను పరిశీలించారు. వారికి డబ్బులను సేవింగ్ ఖాతాల్లో జమచేసేందుకు కౌంటర్ స్లిప్పును అందజేశారు. ఈ గ్రామాల్లో మొత్తం 70మందికి రుణమాఫీ, 35మందికి రెన్యువల్ ప్రక్రియ పూర్తిచేసినట్లు ఎఫ్‌ఓఎస్‌లు నాగరాజ్ తెలిపారు.

కృతజ్ఞత సభకు తరలిన ఉపాధ్యాయులు

మరికల్: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో పీఆర్‌టీయూటీజీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన కృతజ్ఞత సభకు జిల్లా నుంచి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ మేరకు.. పీఆర్టీయూటీజీ జిల్లా అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ.. పదేళ్లనుంచి పెండింగ్‌లో ఉన్నా బదిలీలు, పదోన్నతి కల్పిస్తూ విద్యభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఉపాధ్యాయులకు న్యాయం చేయించిన ఘనత హర్షవర్ధన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.



ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



వాహనదారులతో మాట్లాడుతున్న కానిస్టేబుల్

నారాయణపేట రూరల్: ప్రతి వాహనదారుడు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హెడ్‌కానిస్టేబుల్ బాలరాజు అన్నారు. స్థానిక శ్రీ సత్యనారాయణచౌరస్తాలో వాహనదారులకు ఆదివారం సాయంత్రం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నంబర్‌ప్లేట్ లేకపోతే సదరు వాహనాలను క్రైం చేయడానికి వాడుతున్నారని గుర్తించాల్సి వస్తుందన్నారు. నిబంధనల ప్రకారమే నంబర్‌ప్లేట్ ఏర్పాటు చేయాలని, ఇష్టారీతిగా ఉండొద్దని సూచించారు. వాహనం నడిపే సమయంలో హెల్మెట్, సీటుబెల్టును తప్పనిసరిగా ఉపయోగించాలని, అవి మన ప్రాణాలను కాపాడుతాయన్నారు. అతివేగం ఎంతో ప్రమాదకరమని, నిర్ణత వేగంతోనే వాహనాలను నడపాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరిత్యా నేరమన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు సంతోష్, గోవింద్‌రెడ్డి పాల్గొన్నారు.

‘పేట’ వాసికి ఉత్తమ సేవా అవార్డు



అవార్డు అందుకుంటున్న రవికుమార్

నారాయణపేట రూరల్: లయన్స్‌క్లబ్ ఆఫ్ ఇంటర్‌నేషనల్ వారు అందించే ఉత్తమ సేవా పురస్కారం ఈ ఏడాది పేట వాసికి లభించింది. పట్టణానికి చెందిన కూరగాయల వ్యాపారి రవికుమార్‌గౌడ్ లయన్స్‌క్లబ్‌లో కో–శాధికారిగా ఉంటూ లయన్స్‌క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలు చేయడంతోపాటు స్వచ్ఛందంగా ఎన్నో ప్రభుత్వ పాఠశాలలు, ఆలయాలకు ఆర్థికసాయం, అవసరమైన వసతుల ఏర్పాటుకు తనవంతుగా విరాళాలు అందించారు. వైద్యసాయం నిమిత్తం వచ్చిన వారికి తనవంతంగా సహాయం చేశారు. ఆయన చేసిన సేవలను గుర్తించి లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్‌నేషనల్ ఆధ్వర్యంలో ఉత్తమ సేవా ప్రతిభ అవార్డును అందజేశారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ గవర్నర్ హరినారాయణబట్టడ్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. లయన్ సభ్యులు సహకారంతో మరింత సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు.

కోయిల్‌సాగర్ నీటిని విడుదల చేయాలి



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

మరికల్: ఆయకట్టు కింద సాగుచేస్తున్న వరి నాట్లకు కోయిల్‌సాగర్ నీటిని విడుదల చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి అన్నారు. స్థానిక ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. వరినాట్ల సమయం దగ్గర పడుతున్న ఇప్పటివరకు ప్రభుత్వం నీటి విడుదలపై స్పష్టమైన హామీ ఇవ్వడం లేదన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే కోయిల్‌సాగర్‌లోని నీటిని విడుదల చేసి సాగుకు సహకారించాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి విడతలో లక్ష లోపు ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోపే ప్రజల్లో అసంతృప్తి వచ్చిందన్నారు. కార్యక్రమంలో బసంత్, రామస్వామి, జగదీష్, కొండారెడ్డి, రవి, నర్సింహులు, బాలకృష్ణ, మతిన్, శ్రీను, వెంకటేష్‌గౌడ్, రాజారెడ్డి, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

వీరశైవ లింగాయత్ మండల కమిటీ ఎన్నిక



నూతన కమిటీని సన్మానిస్తున్న వీరశైవ లింగాయత్‌లు

ధన్వాడ: వీరశైవ లింగాయత్ మండల కమిటీ అధ్యక్షుడిగా కే. శివకుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు రవికుమార్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో సమాశాన్ని నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా శ్రీశైలం, కో–శాధికారిగా సురేష్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ ప్రభుత్వం లింగాయత్‌లను ఓబీసీలో చేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ సభ్యులు జి. శివకుమార్, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి వీరన్న, ప్రధాన కార్యదర్శి అక్కాకుల శివకుమార్, కోశాధికారి వసంత్‌రాజ్, ఉపాధ్యక్షుడు నాగభూషణం, నారాయణస్వామి, బసవరాజు, తిప్పయ్య, శ్రీశైలం, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థికసాయం

అమరచింత: ఎన్ఐటీలో సివిల్ ఇంజినీర్ కోర్సు చదువుకుంటున్న గౌరి అనే విద్యార్థిని ఆర్థికంగా ఇబ్బందులతో ఉన్న విషయం తెలుసుకున్న పట్టణానికి చెందిన జరిచీరల వ్యాపారి మహంకాళి శ్రీనివాసులు ఆర్థికసాయం అందించారు. మదనాపురం మండలం బొగ్గులోనితండాకు చెందిన గౌరి ఎన్ఐటీలో సివిల్ ఇంజినీర్ కోర్సులో మణిపూర్ రాష్ట్రంలో సీటు వచ్చింది. అమ్మాయి కుటుంబం పేదరికంలో ఉండడంతో ఆమె ఉన్నత చదువులు కోసం శ్రీనివాసులు రూ.1.50లక్షల ఆర్థికసాయం అందించారు. ఎంపీటీసీ మహంకాళీ విష్ణు, రామలింగం, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

సేవ చేయాలనే సంకల్పం గొప్పది

ఆత్మకూర్: అంధ విద్యార్థులకు ఉచితంగా వసతితో కూడిన కంప్యూటర్ శిక్షణ ఇవ్వాలనే సంకల్పం ఎంతో గొప్పదని మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్ అన్నారు. ఆదివారం ఆత్మకూర్‌లో సమ్మిళిత ఫౌండేషన్, హెల్ప్‌ఫర్ ద బ్లైండ్ సంస్థల ఆధ్వర్యంలో అంధ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని చైర్‌పర్సన్ గాయత్రి ప్రారంభించారు. ఈ అవకాశాన్ని ఆత్మకూర్‌తో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన అంధ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సభ్యుడు గడ్డమీది శ్రీనివాసలు, సాఫ్ట్‌వేర్ కుర్ని రవికాంత్, సంస్థల నిర్వాహకులు గణేష్‌రెడ్డి, గాండ్ల శివ కుమార్ పాల్గొన్నారు.

కూలిన గ్రంథాలయ భవన పైకప్పు.. తప్పిన ప్రమాదం



కూలిన భవన పైకప్పు పెచ్చులు



ఊట్కూరులో కూలిన మట్టి ఇల్లు

కోస్గి: ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం తాకిడికి గ్రంథాలయ భవనంలో పైకప్పు పెచ్చులు కూలి పడ్డాయి. ఆదివారం పడడం, ఆ సమయంలో గ్రంథాలయంలో పాఠకులెవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. గ్రంథాలయానికి పక్కా భవనం లేకపోవడంతో ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో తాత్కాలికంగా గ్రంథాలయం కొనసాగిస్తున్నారు. 105 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ భవనాన్ని ప్రమాదభరిత భవనంగా అధికారులు నిర్ధారించినప్పటికి, నూతన భవన నిర్మాణం పూర్తి అయినప్పటికి నేటికి ప్రారంభించకపోవడంతో పురాతన భవనంలోనే గ్రంథాలయం తాత్కలికంగా కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పురాతన భవనం పైకప్పు పెచ్చులు ఊడి పడ్డాయి. ఇప్పటికైఅధికారులు నిర్మాణం పూర్తి అయిన నూతన భవనాన్ని ప్రారంభించాలని పాఠకులు కోరుతున్నారు.

ఊట్కూరు: ముసురు వర్షానికి మండలంలోని మేస్ బజార్, పాతపేట, గద్వాల్ గేరి తదితర ప్రాంతాలలో ఆదివారం తెల్లవారుజామున మట్టి ఇళ్లు కూలిపోయాయి. కుమ్మరి లక్ష్మమ్మ, మహ్మమద్‌ఖాలీక్, వెంకటమ్మ, బాలమ్మ తదితర ఇండ్లు కూలిపోవడంతో వారి నిత్యావసర వస్తువులు మట్టిలో కలిసిపోయాయి. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు రవికుమార్, అశోక్‌కుమార్ బాధితుల ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. ప్రభుత్వం ద్వారా ఆదుకునేలా చూస్తామన్నారు.

పార్టీకి తీరని లోటు..

ఊట్కూరు: సీపీఐఎంఎల్ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఆశయసాధనకు కృషి చేద్దామని డివిజనల్ కార్యదర్శి సలీం కోరారు. ఆదివారం మండలంలోని బిజ్వార్ శ్రామిక భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 15న ఖమ్మంలో రైలు ప్రమాదంలో మృతిచెందడం దురదృష్టకరమని ఆయన అన్నారు. 50 ఏండ్ల విప్లవ ఉద్యమంలో ప్రజల కోసం ఎనలేని కృషిచేశారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి, నాయకులు మల్లేష్, గోవిందు, నర్సింహులు, బాలకిషన్‌గౌడ్, కతలప్ప పాల్గొన్నారు.



చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నిండిన చెక్‌డ్యాం



మద్దూరు: కొత్తపల్లి మండలంలోని లింగల్‌చేడ్ వద్ద పెద్దవాగుపై ఇటీవల నిర్మించిన చెక్‌డ్యాం చిన్నపాటి వర్షానికి నిండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రూ. 8కోట్ల 40 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో ఈ చెక్ డ్యాం నిర్మాణం చేపట్టారు. ఇంకా పనులు పూర్తిస్థాయిలో కాకపోయిన చెడ్ డ్యాం నిర్మాణం మాత్రమే పూర్తయింది. దీంతో కోస్గి, పరిగి, దౌల్తాబాద్ మండలాల్లో కురిసిన వర్షాలకు లింగల్‌చేడ్ పెద్దవాగులోకి నీరు రావడంతో చెడ్ నిండింది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



పేటలో అవదూత మఠంలో యజ్ఞం చేస్తున్న కమిటీ సభ్యులు

నారాయణపేట రూరల్: పట్టణంలోని శ్రీ సద్గురు అవదూత నర్సింహాస్వామి మఠంలో ఆదివారం గురుపౌర్ణమిని ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామివారికి రుద్రాభిషేకం, బిల్వార్చన, ప్రత్యేకపూజలు నిర్వహించారు. మేళతాళాలు, భజనా సంకీర్తనలతో ఆలయ ప్రదక్షణ చేపట్టారు. అనంతరం స్వామివారి పల్లకిసేవా, అన్నదానం చేశారు. అలాగే పట్టణంలోని శ్రీసత్యసాయి మందిరంలో గురుపౌర్ణమి సందర్భంగా భగవాన్ శ్రీ సత్యసాయిబాబా చిత్రపటంతో పట్టణ పురవీధుల గుండా నగర సంకీర్తన నిర్వహించారు. భక్తులు హాజరై స్వామివారిని కీర్తిస్తూ పాటలు పాడుతూ భజనలు చేశారు. ఆయా కార్యక్రమంలో మనోహర్‌గౌడ్, దేవదత్తథగే, బాలాజీ, కన్వీనర్ చిట్టెంమాధవరెడ్డి, గోపీనాథ్‌రావు, మల్లికార్జున్, శివరాజ్, బీవీఎన్‌రెడ్డి, ఆనంద్‌వారి, మోహన్, విజయ్‌కుమార్, రమేష్ పాల్గొన్నారు.

పతాంజలి యోగా సమితి ఆధ్వర్యంలో..

పతాంజలి యోగా సమితి ఆధ్వర్యంలో గురుపౌర్ణమిని ఘనంగా నిర్వహించారు. స్థానిక సిటిజన్ క్లబ్ ఆవరణలో యజ్ఞం నిర్వహించి, స్వామివారి పల్లకి సేవా కనుల పండువగా నిర్వహించారు.

శాకాంబరీదేవిగా అమ్మవారు

మండలంలోని సింగారం శ్రీ గిరిపీఠంపై కొలువైన భవానీమాతా ఆదివారం శాకాంబరీదేవిగా దర్శనమిచ్చారు. గురుపౌర్ణమిని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

శక్తి పీఠం ఆధ్వర్యంలో..

నారాయణపేట: జిల్లా కేంద్రంలోని శక్తి పీఠం శ్రీ సంత్ మఠమూల మహా సంస్థానంలో ఆదివారం శక్తి పీఠం ఆధ్వర్యంలో గురుపౌర్ణమి నిర్వహించారు. శక్తి పీఠం వ్యవస్థాపకులు, ఆధ్యాత్మిక గురువులు పూజ్య శ్రీ స్వామి శాంతానంద పురోహిత్ వారికి పాదపూజ నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, శక్తి పీఠం భజన మండలి, భక్తులు పాల్గొన్నారు.

దామరగిద్ద: ఉత్తమ వ్యక్తిత్వ నిర్మాణానికి భగవత్ గీత ప్రతికగా నిలుస్తుందని సింగారం పీఠాధిపతి శివస్వామి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆలయంలో గురుపౌర్ణమి సందర్భంగా గురు పూజోత్సవం నిర్వహించారు. ఈ మేరకు.. శివస్వామి మాట్లాడుతూ.. భగవత్‌గీత యావత్ ప్రపంచ దేశాలకు ఆదర్శనీయమన్నారు. అనంతరం గురుపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రవీంద్రనాథ్, కృష్ణయ్యగౌడ్, విండో అధ్యక్షుడు ఈదప్ప, బసిరెడ్డి, భీంషప్ప, గుండప్ప, సత్యనారాయణ రెడ్డి, విజయమోహన్‌రెడ్డి, వెంకట్రాములు, నాగేందర్, సత్యనారాయణ సమితి సభ్యులు సురేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా: భక్తులు గురుభక్తిని అలవర్చుకోవాలని కిల్లె బృహన్మఠ పీఠాధిపతి శ్రీ శాంతమల్ల శివచార్యమహాస్వామి అన్నారు. ఆదివారం చేగుంట ఆలయంలో పీఠాధిపతులుకు గురుపౌర్ణిమ సందర్భంగా వారికి పాదపూజ, సన్మానం నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గురుమూర్తి శివచార్య మహాస్వామి, శ్రీ క్షీర లింగమహాస్వామి, భక్తులు పాల్గొన్నారు.

మరికల్: మండలంలో గురుపౌర్ణమి వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని ఆదివారం మాత మాణికేశ్వరీ ఆలయంలో పూజలు చేశారు. అలాగే శివస్వాములు తమ గురుస్వామి జగదీష్‌కు పాదాభివందనం చేసి ఘనంగా సన్మానించారు. మండలంలోని పలు గ్రామాల్లో కూడా గురుపౌర్ణమి వేడుకలను నిర్వహించుకొని భక్తులకు తీర్థప్రసాదాలతోపాటు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో రఘు, రాందేవ్, మహేష్, రాజు పాల్గొన్నారు.

ధన్వాడ: గురు పౌర్ణమిని పురస్కరించుకుని ఆదివారం మండంలలోని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గురుస్వామి గిరిధర్‌గౌడ్, సావిత్రమ్మను కృష్ణయ్య కుటుంబ సభ్యులు శాలువాతో సన్మానించారు. అనంతరం అన్నదానం చేశారు. అలాగే గున్ముక్లలో సాయిబాబా ఆలయంలో అభిషేకం, అలంకరణ హారతిసేవలు, అన్నదానం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సత్యసాయి భజన మండలి జిల్లా కన్వీనర్ చిట్టెం మాదవరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు వెంకట్రాం రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రామచంద్రయ్య, నీరటి నర్సింహానాయుడు తదితరులు పాల్గొన్నారు.



నిడిగుర్తిలో ..

ఊట్కూరు: గురుపౌర్ణమి సందర్భంగా నిడుగుర్తిలోని షిర్డీ సాయిబాబా మందిరంలో పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేపట్టారు. అనంతరం మహిళలు గోరింటాకు కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టారు. బిజ్వార్‌లో ఆషాఢమాసం పౌర్ణమి సందర్భంగా ఆదివారం చిన్నారులు బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బొడ్రాయి వద్ద వేపాకు, గుగ్గిల్లతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్ఎస్‌కే సమాజ్ అధ్యక్షుడు అశోక్‌కుమార్, మహిళా అధ్యక్షురాలు రాధ, ప్రకాష్, బట్టి శ్రీనివాస్ గౌడ్, రాములు, వెంకటేష్‌గౌడ్, అనిల్ పాల్గొన్నారు.

నర్వ: మండలంలోని పాథర్చేడ్‌లో గురుపౌర్ణమిని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ మేరకు.. షిర్డీసాయి ఆలయంలో ఆలయ ధర్మకర్త రిటైర్డ్ జీహెచ్ఎం సంజన్న ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవమూర్తిని పల్లకిలో ఊరేగించారు. భక్తులు భజనలు చేస్తూ గ్రామ పురవీధుల గుండా ఈ పల్లకిసేవ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్యాంలాల్, కృష్ణయ్య పాల్గొన్నారు.

మక్తల్: ఆషా శుద్ధ పూర్ణిమ, వ్యాసపూర్ణిమ గురుపౌర్ణమి సందర్భంగా పట్టణంలోని ఆదివారం నల్లజానమ్మ ఆలయంలో ఆషాఢ మాస గోరింటాకు సంబరాలను నిర్వహించారు. అనంతరం గోరింటాకు విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో బావాసర్ సమాజ్ సంఘం ఉపాధ్యక్షుడు మహేంద్ర కార్ విజయలక్ష్మి, అనసూయ, సరితా, జాయింట్ కార్యదర్శి నిష్కర్ మాధురి, అనిత, అరుంధతి, విజయలక్ష్మి, గాయత్రి పాల్గొన్నారు.

మాగనూర్: నేరడగంలోని శ్రీ సిద్ధలింగ మహాస్వాముల మఠంలో గురు పౌర్ణమిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన గురువులకు పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. గురువులకు వస్త్రాల బహుకరణ చేయడంతోపాటు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



మక్తల్‌లో ..



ధన్వాడలో



పేటలో స్వామిజీకి పాదపూజ చేస్తున్న భక్తులు

మొక్కలు నాటాలి..

అమరచింత: పర్యావరణ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని డీఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణంలో ఆదివారం మొక్కలు నాటారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రకృతిని ఎంతగా కాపాడుకుంటే అది అంతకు రెట్టింపు ఆరోగ్యకర వాతావరణం అందిస్తుందన్నారు.

ప్రారంభమైన కాడీపీర్ల పండుగ

నర్వ: మండల కేంద్రంలోని లంకాల్ గ్రామంలో ప్రతి ఏటా కాడీపీర్లు (చిన్నపీర్లు) పండుగను ఘనంగా నిర్వహిస్తారు. ఈ పండుగలో భాగంగా కాడీపీర్లు కొలువుదీరి భక్తులకు దర్శనమిస్తున్నాయి. ఈ నెల 28న రాత్రి సవారి, 29న, పగలు సవారి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బాబుమియా తెలిపారు. ఉత్సవాలను తిలకించేందుకు భక్తులు కర్ణాటక, మహా రాష్ట్ర నుంచి తరలి వస్తారు.